**MEDIA COVERAGE – INTERNATIONAL CONFERENCE ON VEGETABLE OILS – 2023**

# వంట నూనె ఉత్పత్తికి పరిశోధనలు జరగాలి

● డాక్టర్ మంగళారాయ్

**రాజేంద్రనగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి):** దేశంలో తలసరి వంట నూనె వాడకం సంవత్సరానికి 18.7 కిలోలుగా ఉందని, దాని ప్రకారం 2050 నాటికి 40.89 మిలియన్ టన్నుల వంట నూనె అవసరపడుతుందని, అందుకోసం అవసరమైన పరిశోధనలు జరగాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగళారాయ్ అభిప్రాయపడ్డారు. భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ (ఐఐఓఆర్), భారతీయ నూనెగింజల పరిశోధనా సంఘం (ఐఎస్ఓఆర్) సంయుక్తంగా ఐదు రోజుల పాటు రాజేంద్రనగర్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వంట నూనెల సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మంగళారాయ్ మాట్లాడుతూ, ద్వితీయ శ్రేణి వ్యవసాయాన్ని పెంపొందించడంలో మానవ వనరులు, సాంకేతిక అభివృద్ధి అనివార్యమన్నారు. ఐసీఏఆర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఆయిల్‌సీడ్స్ అండ్ పల్సెస్) డాక్టర్ సంజీవ్ గుప్తా మాట్లాడుతూ నూనె గింజల ఉత్పత్తిని మూడింతలు పెంచి పసుపు విప్లవం సాధించడంలో టెక్నాలజీ మిషన్ పాత్రను గుర్తు చేసుకున్నారు. కర్ణాటక ఆయిల్ ఫెడరేషన్ ఛైర్మన్, పార్లమెంట్ సభ్యుడు అన్నా సాహెబ్ శంకర్ జొల్లె మాట్లాడుతూ, స్వల్ప కాలిక, అధిక దిగుబడినిచ్చే వంగడాల అభివృద్ధి ద్వారా నూనెగింజల్లో ఆత్మ నిర్భరత సాధించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా 24 మంది అభ్యుదయ రైతులను సన్మానించారు. 50 మంది నూనె గింజల పరిశోధకులకు ఐఎస్ఓఆర్ ఫెలోషిప్ ఇచ్చారు. నూనె గింజల పరిశోధనలపై మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రదర్శనలో వివిధ ప్రభుత్వ, వాణిజ్య సంస్థలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఫేర్ ల్యాబ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర మాథుర్, నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ డాక్టర్ మినేష్ షా, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ నీరజ ప్రభాకర్, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.మాథూర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎం.సుజాత పాల్గొన్నారు.



నూనె గింజల పరిశోధనలపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు

సూర్య
www.suryaa.com

# ప్రారంభమైన ఐదు రోజుల వంట నూనెల సదస్సు



రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ (జనవరి 17) : భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ, భారతీయ నూనెగింజల పరిశోధన సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల అంతర్జాతీయ వంట నూనెల సదస్సును మంగళవారం ఫార్మర్ సెక్యూరిటీ డేర్ డీఐ ఐసీఏఆర్ రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ప్రారంభించారు. డాక్టర్ సంజీవ్ గుప్త, ఏడీజీ, ఐసీఏఆర్ స్వాగతపోన్యాసంలో నూనెగింజల ఉత్పత్తిని మూడింతలు పెంచి, పసుపు విప్లవం సాధించడంలో టెక్నాలజీ మిషన్ పాత్రను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# నాణ్యమైన విత్తనాలతో నూనెగింజల అధిక దిగుబడి

## ● ఎన్‌డీడీబీ ఛైర్మన్ మీనేష్ షా

ఈనాడు, హైదరాబాద్: మనదేశంలో వంటనూనెల కొరత తీరాలంటే నాణ్యమైన విత్తనాలను ఇచ్చి నూనెగింజల పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెంచాలని, విస్తరణ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలని 'జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి మండలి'(ఎన్‌డీడీబీ) ఛైర్మన్ మీనేష్ షా సూచించారు. వంటనూనెలపై ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో 4 రోజుల సదస్సును మంగళవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలు నూనెగింజల పంటల సాగు, దిగుబడుల పెంపులో కీలకపాత్ర పోషిస్తాయని వివరించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ మంగళ్‌రాయ్ మాట్లాడుతూ దేశంలో మానవ వనరులను, అధునాతన పరిజ్ఞానాన్ని వ్యవసాయ వాణిజ్య అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. కర్ణాటక నూనెగింజల ఉత్పత్తిదారుల సమాఖ్య ఛైర్మన్, ఎంపీ అన్నాసాహెబ్ శంకర్ జోలి మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ పథకంతో అధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులకు అందించాలన్నారు. తక్కువ కాలవ్యవధిలో పండే వంగడాలు వస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. భారత నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మాథుర్ మాట్లాడుతూ దేశంలో వంటనూనెల కొరత



పొద్దుతిరుగుడు పంట సాగుపై సావనీర్ విడుదల చేస్తున్న మంగళ్‌రాయ్. చిత్రంలో ఆర్‌కే మాథుర్, నీరజా ప్రభాకర్, సంజీవ్ గుప్తా, ఎంపీ అన్నాసాహెబ్ శంకర్ జోలె, మీనేష్‌షా, డీమాథుర్, సుజాత

కారణంగా నూనెగింజల పంటలకు ఎంతో డిమాండు ఉందన్నారు. తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి నీరజాప్రభాకర్ మాట్లాడుతూ ఇతర నూనెగింజలతో పోలిస్తే ఆయిల్‌పాం గింజల నుంచి నూనె ఉత్పత్తి అధికంగా ఉంటుందని దీని సాగును రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. పొద్దుతిరుగుడు పంట సాగులో అధునాతన పద్ధతులను వివరిస్తూ రూపొందించిన పుస్తకాన్ని సదస్సుకు హాజరైన అతిథులు ఆవిష్కరించారు. ఈనెల 17 నుంచి 21 వరకూ జరిగే ఈ సదస్సులో వంటనూనెల వాణిజ్యం, నూనెగింజల పంటలపై చర్చిస్తామని శాస్త్రవేత్తలు సుజాత, రఘునాథ్ తెలిపారు. నూనెగింజల విత్తనాలు, యంత్రాలు, అధునాతన పరిజ్ఞానంపై ఏర్పాటు చేసిన ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.

Date : 18/01/2023 EditionName : GREATER HYDERABAD PageNo :

epaper.eenadu.net



పురస్కారాలు అందుకుంటున్న పి.గణేష్; శ్రీధర్; ఎం.తులసీరాం

## వెజిటెబుల్ ఆయిల్స్ 2023 సదస్సు పురస్కారాలు

**రాజేంద్రనగర్, న్యూస్‌టుడే :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ వెజిటెబుల్ ఆయిల్స్ 2023 సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉత్తమ రైతులకు పురస్కారాలు అందించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు రైతులు ఎం.తులసీరాం, పి.గణేశ్, శ్రీధర్‌లకు పురస్కారాలు దక్కాయి. కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ మంగల్‌రాయ్, ఐసీఏఆర్ హైదరాబాద్ డైరెక్టర్ డా.ఆర్‌కే మాథుర్, వీసీ డా.నీరజా ప్రభాకర్, ఐసీఏఆర్ ఏడీజీ డా.సంజీవ్‌గుప్తా, ఎన్‌డీడీబీ ఛైర్మన్ డా.మనీష్ షా, ఎఫ్ఏఆర్ఈ ల్యాబ్స్ ఎండీ డా.డీ మాథుర్, ప్రధాన శాస్త్రవేత్త డా.సుజాత, చిక్కోడి ఎంపీ అన్నా సాహెబ్ శంకర్ జోలె పాల్గొన్నారు.

Date : 18/01/2023 EditionName : TELANGANA( ADILABAD ) PageNo :

epaper.eenadu.net

## పురస్కారం ప్రదానం

**రాజేంద్రనగర్, న్యూస్‌టుడే:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ వెజిటెబుల్ ఆయిల్స్ 2023 సదస్సులో జక్రాన్‌పల్లికి చెందిన గంగారెడ్డికి ఉత్తమ రైతు పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ మంగల్‌రాయ్, ఐసీఏఆర్ హైదరాబాద్ డైరెక్టర్ డా.ఆర్‌కే మాథుర్ పాల్గొన్నారు.




Date : 18/01/2023 EditionName : TELANGANA ( NIZAMABAD ) PageNo :

epaper.eenadu.net

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వెజిటబుల్ ఆయిల్స్ సదస్సు

**ఈనాడు, హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ వెజిటబుల్ ఆయిల్స్-2023 సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉత్తమ రైతులకు పురస్కారాలు అందజేశారు. ఉమ్మడి జిల్లా నుంచి కరీంనగర్‌కు చెందిన కుర్ర అనూషారెడ్డి, కోరుట్లకు చెందిన నాగేశ్వర్‌రెడ్డి పురస్కారాలు అందుకున్నారు. కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ మంగల్‌రాయ్, ఐసీఏఆర్ హైదరాబాద్ డైరెక్టర్ డా.ఆర్‌కే మాథుర్, వీసీ డా.నీరజాప్రభాకర్, ఐసీఏఆర్ ఏడీజీ డా.సంజీవ్‌గుప్తా, ఎన్‌డీడీబీ ఛైర్మన్ డా. మనీష్ షా, ఎఫ్ఏఆర్ఈ ల్యాబ్స్ ఎండీ డా.డి.మాథుర్, ప్రధాన శాస్త్రవేత్త డా. సుజాత, చిక్కోడి ఎంపీ అన్నా సాహెబ్ శంకర్ జోలె తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న అనూషారెడ్డి(కరీంనగర్), నాగేశ్వర్‌రెడ్డి(కోరుట్ల)

Date : 18/01/2023 EditionName : TELANGANA( KARIMNAGAR ) PageNo :

epaper.eenadu.net



# జిల్లా రైతుకు పురస్కారం

**కామారెడ్డి వ్యవసాయం, న్యూస్‌టుడే:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ వెజిటబుల్ ఆయిల్స్- 2023 సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉత్తమ రైతులకు పురస్కారాలు అందించారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలానికి చెందిన జి.గంగాధర్‌కు అవార్డు దక్కింది.

Date : 18/01/2023 EditionName : TELANGANA( KAMAREDDY ) PageNo :

epaper.eenadu.net

బుధవారం 18 జనవరి 2023

# రైతుకు సత్కారం

**దెందులూరు, న్యూస్‌టుడే:** దెందులూరు మండలం చల్లచింతలపూడికి చెందిన రైతు సింహాద్రి సత్యనారాయణను ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు మంగళవారం ఘనంగా సత్కరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్జాతీయ వెజిటెబుల్ ఆయిల్స్ 2023 సదస్సులో నూనె గింజల ఉత్పత్తిలో ప్రగతి సాధిస్తున్న రైతులను సన్మానించారు. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆయిల్‌పామ్‌లో అధిక దిగుబడులు సాధించడంతో పాటు తోటి రైతులకు సమాచారాన్ని అందుబాటులో ఉంచడంలో చేసిన కృషిని గుర్తించిన అధికారులు తనను సత్కరించారని సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఐసీఏఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ మంగల్‌రాయ్, ఐసీఏఆర్ డైరెక్టర్ మాధుర్, వీసీ నీరజా ప్రభాకర్, ఏడీజీ సంజీవ్‌గుప్తా, ఎస్‌డీడీబీ ఛైర్మన్ మనీష్ షా, ఎఫ్ఏఆర్ఈ ల్యాబ్స్ ఎండీ మాధుర్, ప్రధాన శాస్త్రవేత్త డా.సుజాత తదితరులు పాల్గొన్నారు.




సత్యనారాయణను సత్కరిస్తున్న ఐసీఏఆర్ అధికారి

Date : 18/01/2023
EditionName : ANDHRA PRADESH( ELURU ) PageNo :

epaper.eenadu.net



రాజ్‌కుమార్(నారాయణరావుపేట), ఎ.మహేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి (చిన్నకోడూరు)

# ఉత్తమ రైతులకు అవార్డులు

హైదరాబాద్: రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ వెజిటెబుల్ ఆయిల్స్ 2023 సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉత్తమ రైతులకు పురస్కారాలు అందించారు. వీరిలో సిద్దిపేట జిల్లాకు చెందిన ముగ్గురు ఉండటం విశేషం. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ మంగల్‌రాయ్, ఐసీఏఆర్ హైదరాబాద్ డైరెక్టర్ డా.ఆర్‌కే మాథుర్, వీసీ డా.నీరజా ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

Date : 18/01/2023 EditionName : TELANGANA ( SIDDIPET ) PageNo :

epaper.eenadu.net



రాజేంద్రనగర్‌లోని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ వెజిటెబుల్ ఆయిల్స్ -2023 సదస్సులో రంగారెడ్డి జిల్లా షాబాద్‌కు చెందిన రఘునాథ్ ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నారు.

Date : 18/01/2023 EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# రైతులకు పురస్కారం




అవార్డులు అందుకుంటున్న రైతులు జి.చిన్న మల్లారెడ్డి, కె.రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ వెజిటెబుల్ ఆయిల్స్ 2023 సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉత్తమ రైతులకు పురస్కారాలు అందించారు. ఆత్మకూరు మండలానికి చెందిన జి.చిన్నామల్లారెడ్డి, గార్లదిన్నెకు చెందిన కె.రామిరెడ్డి, అనంతపురానికి చెందిన భాస్కర్‌రెడ్డి అవార్డులు అందుకున్నారు.

Date : 18/01/2023 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR. ) PageNo :

# खाद्य तेल पर पाँच दिवसीय अंतरराष्ट्रीय सम्मेलन आरंभ

**हैदराबाद, 17 जनवरी-(मिलाप ब्यूरो)** तिलहन के क्षेत्र में आत्मनिर्भरता को प्रोत्साहन देने के लिए आईसीएसआर-इंडियन इंस्टीट्यूट ऑफ ऑयल सीड्स रिसर्च द्वारा शहर में पाँच दिवसीय अंतरराष्ट्रीय सम्मेलन (आईसीवीवो-2023) आज से आरंभ हुआ। इंडियन काउंसिल ऑफ एग्रीकल्चर रिसर्च तथा इंडियन सोसाइटी ऑफ ऑयल सीड्स रिसर्च के सहयोग से प्रोफेसर जयशंकर तेलंगाना स्टेट एग्रीकल्चर इंस्टीट्यूट में आयोजित सम्मेलन का उद्घाटन आईसीएआर नई दिल्ली की पूर्व महानिदेशक डॉ. मंगला राय ने किया।

अवसर पर कर्नाटक ऑयल सीड्स फेडरेशन के चेयरमैन तथा सांसद अन्नासाहेब शंकर जोले, फेयर लैब्स के प्रबंध निदेशक डॉ. द्विजेंद्र माथुर, आईसीएसआर के एडीजी (ऑयल सीड्स एंड पल्सेज) डॉ. संजीव गुप्ता, एनडीडीबी के चेयरमैन मनीष शाह, श्री कोंडा लक्ष्मण हार्टिकल्चर यूनिवर्सिटी की कुलपति डॉ. नीरजा प्रभाकर, इंडियन इंस्टीट्यूट ऑफ ऑयल सीड्स रिसर्च के निदेशक डॉ.आर.के. माथुर व अन्य गणमान्य उपस्थित थे। डॉ. मंगला राय ने अपने उद्बोधन में माध्यमिक कृषि को बढ़ावा देने के लिए मानव संसाधन विकास और प्रौद्योगिकी विकास के महत्व पर मुख्य रूप से प्रकाश डाला। अन्नासाहेब शंकर जोले ने अपने विचार रखते हुए कहा कि भारत को तिलहन में आत्मनिर्भर बनाने के लिए कम अवधि और अधिक उपज देने वाली तिलहन किस्मों को विकसित करने की आवश्यकता है। इस प्रकार की तिलहन फसलों से माँग और आपूर्ति के अंतर को कम करने में भी योगदान दिया जा सकता है। डॉ.आर.के. माथुर ने कहा कि एक स्वस्थ विकल्प के रूप में सूक्ष्म शैवाल से सूक्ष्म खाद्य तेलों के उत्पादन क्षेत्र में व्यापक संभावनाएं हैं। मीनेश शाह ने कहा कि गुणवत्ता वाली तिलहन फसलों के उत्पादन को व्यापक स्तर पर बढ़ावा देने के लिए तेल सहकारी समितियों के समर्थन की आवश्यकता है। डॉ. नीरजा प्रभाकर ने कहा कि कुलपति तिलहनी फसलों की तुलना में ताड़ से अधिक तेल प्राप्त होता है। अन्य फसलों के उत्पादन को भी समुचित प्रोत्साहन दिया जाना चाहिए।




पांच दिवसीय इंटरनेशनल कांफ्रेंस ऑन वेजिटेबल ऑयल्स के उद्घाटन कार्यक्रम का दृश्य।

डॉ. संजीव गुप्ता ने स्वागत वक्तव्य देते हुए कहा कि प्रौद्योगिकी मिशन ने तिलहन के क्षेत्र में पीली क्रांति की शुरुआत की है। इसने देश में तिलहन उत्पादन को तीन गुना कर दिया है। संबंधित प्रौद्योगिकी, व्यापक शोध तथा तिलहन कृषि प्रोत्साहन से देश को इस दिशा में आत्मनिर्भरता की ओर अग्रसर किया जा सकता है। कार्यक्रम में आईसीवीवो-2023 स्मारिका तथा तीन प्रकाशनों सहित तकनीकि प्रदर्शनी का उद्घाटन किया गया। अवसर पर आंध्र प्रदेश, गुजरात, कर्नाटक, राजस्थान और तेलंगाना के चौबीस किसानों को नवीन प्रथाओं द्वारा उच्च तिलहन पैदावार हासिल करने के लिए सम्मान प्रदान किया गया। साथ ही तिलहन विकास में उल्लेखनीय योगदान के लिए पचास आईएसओआर सदस्यों को 'आईएसओआर फेलो' के रूप में सम्मानित किया गया। बताया गया कि वनस्पति तेल अर्थव्यवस्था को प्रभावित करने वाले विभिन्न मुद्दों के समाधान हेतु रोडमैप तैयार करने के लिए आयोजित अंतरराष्ट्रीय सम्मेलन का मुख्य उद्देश्य वनस्पति तेलों पर अनुसंधान, व्यापार, मूल्य श्रृंखला और नीति के क्षेत्र में व्यापक चर्चा करना है। इस दौरान वनस्पति तेल क्षेत्र के पारिस्थितिक तंत्र, उत्पादन, व्यापार और मूल्य श्रृंखला की मजबूती को प्रोत्साहन देने हेतु प्रभावी प्रयासों पर बल दिया जाएगा। पाँच दिवसीय अंतरराष्ट्रीय सम्मेलन के दौरान फसल उत्पादकता में सुधार के लिए सीमांत विज्ञान, अनुकूल पर्यावरण, उत्पादन बढ़ाने के लिए बेहतर कृषि विज्ञान, मूल्यवर्धन और गुणवत्ता में सुधार जैसे विषयों को भी आधार बनाया जाएगा। उद्घाटन सत्र का समापन इंडियन इंस्टीट्यूट ऑफ ऑयल सीड्स रिसर्च के निदेशक डॉ.आर.के. माथुर के धन्यवाद ज्ञापन से हुआ।

సాక్షి

# వంట నూనె గింజల ఉత్పత్తి పెంచాలి



నూనె గింజల పరిశోధనల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు

- నగరంలో అంతర్జాతీయ వంటనూనెల సదస్సు
- దేశ విదేశాల నుంచి 300పైగా శాస్త్రవేత్తలు హాజరు

ఏజీవర్సిటీ: దేశంలో వంటనూనె గింజల ఉత్పత్తిని మూడింతలు పెంచాల్సిన అవసరం ఉందని ప్రపంచవ్యాప్తంగా ప్రధానంగా పామాయిల్, సోయా, ఆవాలు, పొద్దుతిరుగుడు నూనె వాడకం పెరుగుతోందని, దేశంలో వంట నూనెల కొరత అధికంగా ఉందని, ఏడాదికి 1.57 లక్షల కోట్లు వంటనూనెల దిగుమతిపై ఖర్చు పెట్టాల్సి వస్తోందని, వంట నూనె గింజల ఉత్పత్తి భారీగా పెంచాల్సిన అవసరం ఉందని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆయిల్ రీసెర్చ్(ఐసీఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగళ రాయ్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వంట నూనెల సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఐదు రోజుల పాటు జరిగే సదస్సులో దేశ, విదేశాల నుంచి 300 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ నూనె గింజల పంటల ఉత్పత్తిలో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడి సాధించిన 24 మంది అభ్యుదయ రైతులను సన్మానించారు. నూనె గింజల పరిశోధనలకు గుర్తింపుగా 50 మందికి ఐసీఓఆర్ అవార్డులు అందజేశారు. నూనె గింజల పరిశోధనలపై రాసిన మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యానవన విశ్వవిద్యాలయం వీసీ నీరజా ప్రభాకర్, కర్ణాటక పార్లమెంట్ సభ్యుడు సాహెబ్ శంకర్, మానేష్, సుజాత పాల్గొన్నారు.

Date: 18/01/2023, Edition: Hyderabad (Hyderabad), Page: 14
Source : https://epaper.sakshi.com/